# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 251 | హైదరాబాద్ | బుధవారం | 25- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## అదానీ పెట్టుబడుల ఒప్పందాలను
# వెంటనే రద్దు చేయలేం

- అదానీ పెట్టుబడులను వెంటనే రద్దు చేయడం సాధ్యం కాదు
- గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సింగిల్ స్ట్రోక్‌తో రద్దు చేసే పరిస్థితి ఉండదు
- మోదీ ప్రధాని అయ్యాక ప్రైవేటు వ్యక్తుల పెట్టుబడులు పెరిగాయి
- సీఎం రేవంత్ రెడ్డి
- ముల్కీ రూల్స్ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం
- తెలంగాణ బిల్లు ఆమోదంలో జైపాల్ రెడ్డిది కీలక భూమిక
- యాదవరెడ్డి పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిణామ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి తెరవెనక రాజకీయం నడిపారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై తెర వెనక జరిగిన కీలక విషయాలు ప్రజలకు తెలియాలని మిగతా 2లో..

## వాజ్‌పేయ్ శతజయంతి వేళ..
# ఎన్డీఎ ప్రత్యేక భేటీ

- నడ్డా నివాసంలో సమావేశంకానున్న నేతలు
- తాజా రాజకీయ పరిణామాలపై చర్చ



**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**

దివంగత ప్రధాని వాజ్‌పేయి జనయంతిని పురస్కరించుకుని అధికార ఎన్డీయే కూటమి భాగస్వామ్యపక్షాలు బుధవారం దిల్లీలో భేటీ కానున్నాయి. దివంగత నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి వేడుకల నేపథ్యంలో ఎన్డీయే నేతలు ఆయనకు ఘనంగా నివాళులర్పించనున్నారు. అనంతరం భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో బుధవారం సాయంత్రం 4గంటలకు భేటీ కానున్నట్లు సమాచారం. దేశంలో తాజా రాజకీయ పరిస్థితులు, ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో చోటుచేసుకున్న ఘటనల, తదుపరి కార్యాచరణపై చర్చించే అవకాశం ఉంది. ఈ కీలక భేటీకి తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మిగతా 2లో..

## చదువుకున్న మహిళలకు
# వర్క్‌ఫ్రమ్ హోమ్

- గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచే లక్ష్యం
- వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు అవకాశం
- గృహిణులుగా మిగిలి పోకుండా మహిళలకు ఉపాధి అవకాశాలు
- సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం



**అమరావతి,ప్రజాక్షేత్రం:**

గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచడం, వ్యాపార, ఉపాధి అవకాశాలు పెంచడం కోసం కొన్ని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందులో భాగంగా ఒకే చోట కలిసి పని చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనుంది. కో వర్కింగ్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని మిగతా 2లో...

## కొత్త సంవత్సరంలో
# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి
- మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు
- గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు 2లో..

# సంధ్య థియేటర్ ఘటన యాదృచ్ఛికం

- ఎవరూ కావాలని ఇలాంటి ఘటనను కోరుకోరు
- పరిశ్రమకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటా
- సీఎం రేవంత్‌తో కలిసి అన్ని విషయాలు చర్చిస్తా
- రేవతి కుటుంబానికి అండగా నిలబడతాం
- కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించిన దిల్ రాజు
- అర్జున్‌పై కేసు సరికాదన్న రేవతి భర్త భాస్కర్

2 లో



## దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాల
# నిర్వహణకు కమిటీ

- స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హోదా కోసం కేంద్రానికి వినతి
- భక్తులకు దర్శనం, వసతి సౌకర్యాల్లో ఇబ్బంది లేకుండా చర్యలు
- తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగం ఏర్పాటుకు నిర్ణయం
- అన్నప్రసాద తయారీ కేంద్రంలో అదనంగా 258 మంది సిబ్బంది
- కంచి పీఠం పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయింపు
- ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు
- తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన టీటీడీ ఈవో శ్యామలరావు



**తిరుమల,ప్రజాక్షేత్రం:**

తిరుమల అభివృద్ధిపై టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాలు నిర్వహించడానికి కమిటీ ఏర్పాటు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో టీటీడీ ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. స్విమ్స్ హస్పిటల్‌కి జాతీయ హోదా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. తిరుమల పర్యటనలో మిగతా 2లో...

## అంబేడ్కర్‌ను అవమానించిన
# అమిత్‌షాను మంత్రి వర్గం నుండి తొలగించాలి

- ఖమ్మం నిరసన కార్యక్రమంలో
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్

**ఖమ్మం,ప్రజాక్షేత్రం:**

అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించా లని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2లో..



# సంధ్య థియేటర్ ఘటన యాదృచ్ఛికం

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

సంధ్య థియేటర్ ఘటన ఎవరూ కావాలని చేసింది కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు అన్నారు. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెడుతోందనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. చిత్రపరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం రేవతం÷– రెడ్డి ఇప్పటికే అన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. త్వరలోనే సినీ పరిశ్రమ ప్రతినిధులం వెళ్లి సీఎంను కలుస్తామని అన్నారు.. ఎలాంటి సమస్యలు రాకుండా చూసే బాధ్యత నాపై ఉంది‘ అని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ ప్రతిష్టంభన రాకుండా చూస్తానని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబానికి అండగా ఉంటామని కూడా దిల్ రాజు ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను నిర్మాత దిల్ రాజు మంగళవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ‘ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం. సీఎం రేవంత్ రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించారు. నేను అమెరికాలో ఉన్నందున ఇన్ని రోజులు రాలేకపోయా. అమెరికా నుంచి రాగానే ముఖ్యమంత్రిని కలిశా. అల్లు అర్జున్‌ను త్వరలోనే కలుస్తా. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తున్నా. దానికి త్వరలోనే ఫుల్‌స్టాప్ పెడదాం. సినీ పరిశ్రమ వారితోపాటు ప్రభుత్వ పెద్దలను త్వరలోనే కలిసి షరిష్కారం చూపే ప్రయత్నం చేస్తా. చిత్ర పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటా. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. రేవతి భర్త భాస్కర్‌కు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి మెరుగవుతోంది. మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నారని వివరించారు. నిర్మాతతో తోపాటు డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి బాలుడిని పరామర్శించారు. శ్రీతేజ్ రికవరీ అవుతున్నాడని తెలిపాడు. రేవతి మరణం పట్ల బాధను వ్యక్త పరిచారు. కావాలని ఎవరు ఇలాంటి ఘటనలకు పాల్పడరని తెలిపారు. అలాగే రేవతి కుటుంబం కూడా వినోదం కోసమే థియేటర్‌కు వెళ్లారని అన్నారు. రేపు లేదా ఎల్లుండి సీఎం రేవంత్‌ను కలుస్తామని చెప్పారు. సమస్యను పరిష్కరించేందుకు ఛైర్మన్‌గా బాధ్యత తీసుకుంటా అని అన్నారు. ఇటీవల తెలుగు సినిమా పరిశ్రమను మరింత పెద్దదిగా చేయటమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ఆలోచనలు ఉన్నాయని దిల్ రాజు చెప్పుకొచ్చారు. నిజానికి 2014లోనే టాలీవుడ్ అభివృద్ధికి భూములు ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటించినా.. దశాబ్ద కాలంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కానీ గతేడాది సీఎం రేవంత్ రాకతో ఆగిపోయిన నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో తిరిగి ప్రారంభిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది నుంచి గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని.. కమిటీతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా దిల్ రాజు ప్రకటించారు. ఇదిలావుంటే సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ తండ్రి భాస్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని... ఇప్పుడిప్పుడే ట్రీట్మెంట్ కి పాజిటివ్ గా రెస్పాండ్ అవుతున్నాడని, కళ్ళు తెరచి చూస్తున్నాడని అన్నారు. తమ వల్ల అల్లు అర్జున్ అరెస్ట్ అవ్వడం ఇష్టం లేదని.. అల్లు అర్జున్ పై పెట్టిన కేసు వాపసు తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వం నుండి కోమటిరెడ్డి హామీ ఇచ్చారని.. అల్లు అర్జున్ రూ. 25లక్షలు ప్రకటించారని.. ఇప్పటికి రూ. 10లక్షలు ఇచ్చారని అన్నారు. మైత్రి మూవీస్ వారు రూ. 50లక్షలు ఇచ్చారని.. సుకుమార్ ఫ్యామిలీ కూడా అండగా ఉందని అన్నారు.

ఇదిలా ఉండగా.. హాస్పిటల్ కి వెళ్లి శ్రీతేజ్ కుటుంబాన్ని పరామర్శించిన నిర్మాత దిల్ రాజు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఇదిలా ఉండగా.. సంధ్య థియేటర్ ఘటన రిమాండ్ రిపోర్టులో నిందితుల లిస్ట్ ను పోలీసులు విడుదల చేశారు. ఈ కేసులో అల్లు అర్జున్ ను ఏ11 గా చేర్చిన పోలీసులు.. ఏ 18గా పుష్ప నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నిర్మాతను చేర్చారు. ఏ1 నుంచి ఏ8 వరకు థియేటర్ యజమానులు, మేనజర్ ను చేర్చారు. ఏ9 ,ఏ 10 గా సంధ్య థియేటర్ సెక్యూరిటీ, మేనేజర్ ను చేర్చారు.

## దేశవ్యాప్తంగా టీటీడీ కార్యక్రమాల నిర్వహణకు కమిటీ

మొదటి పేజీ తరువాయి

భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.తిరుమలలో తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని, తగినంత సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. తిరుమలలో ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించినట్టు ఈవో చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు వీలుగా ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్‌బ్యాక్‌ను ఏపీ డిజిటల్ సహకారంతో స్వీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. తిరుమలలో ఉన్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తున్నామని అన్నారు. అన్నప్రసాదంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు..కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంప్రదాయ పాఠశాల నిర్వహణకు రూ. 2 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తిరుమలలో నూతనంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. భక్తులు సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ వద్ద రూ.3.6 కోట్లతో టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒంటిమిట్ట రామాలయంలో రూ. 42 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల..శారదా పీఠానికి కేటాయించిన మఠం లీజు రద్దు చేయడానికి నోటీసులు జారీ చేశామని అన్నారు. మఠం నిర్వాహకులు ఇచ్చే సమాధానం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల పర్యటనలో భక్తుల ఆరోగ్య సమస్యలు గుర్తించి సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. దర్శనం, వసతి సౌకర్యాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. భక్తులకు అందించే సేవలపై, వారి సమస్యలను తెలుసుకునేందుకు ఫీడ్ బ్యాక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తిరుమలలో వున్న హోటల్స్ టెండర్ల కేటాయింపులో మార్పులు చేస్తామని తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో అన్నప్రసాద తయారీ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని.. అన్నప్రసాద తయారీ కేంద్రంలో అదనంగా 258 మంది సిబ్బందిని నియమిస్తామని టీటీడీ ఈవో తెలిపారు. మీడియా సమావేశంలో ఛైర్మన్ బిఆర్ నాయుడు కూడా పాల్గొన్నారు.

## వాజ్‌పేయ్ శతజయంతి వేళ.. ఎన్డీఏ ప్రత్యేక భేటీ

మొదటి పేజీ తరువాయి

సహా ఎన్డీయే పక్షాలకు చెందిన నేతలు హాజరుకానున్నారు.రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం నెలకొంది. దీంతో ఈ అంశంపై ఎన్డీయే మిత్రపక్షాల మధ్య మరింత మెరుగైన సమన్వయం సాధించడంతో పాటు కాంగ్రెస్‌కు గట్టిగా సమాధానం చెప్పే విషయంపైనా ఎన్డీయే మిత్రపక్షాల నేతలు చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం జేపీసీ పరిశీలనకు పంపాలని నిర్ణయించిన జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లుల విషయంలో అనుసరించాల్సిన వ్యూహాలు, వచ్చే ఏడాదిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో కూటమి పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు వంటి పలు అంశాలపైనా ఈ భేటీలో చర్చించే అవకాశం ఉంది. ఇటీవల పార్లమెంటు సమావేశాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ(ఖఓ ఓనీటతి) ఎన్డీయే భాగస్వామ్య పక్షాల మధ్య మరింత సమన్వయం పెంపొందించేం దుకు వీలుగా ప్రతి నెలా సమావేశం కావాలని సూచించిన విషయం తెలిసిందే.

## అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను మంత్రి వర్గం నుండి తొలగించాలి

మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమిషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు.హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక పక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.


## అదానీ పెట్టుబడుల ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేం

మొదటి పేజీ తరువాయి

అన్నారు. ముల్కీ, నాన్ ముల్కీ నుంచి 2014 తెలంగాణ ఉద్యమం వరకు చరిత్ర తెలియాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని పుస్తక రూపంలో తేవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ అన్నారు. యుద్ధం వద్దు - శాంతి ముద్దు అంటూ అఖిల భారత శాంతి, సహృద్భావన సంస్థ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ కొంపెల్లి యాదవరెడ్డి రాసిన ’నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్’ పుస్తకాన్ని హైదరాబాద్ రవింద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ పుస్తకం రాయడం గొప్ప విషయమని సీఎం కొనియాడారు. నేటికీ వర్గాల మధ్య పోరుతో దేశంలోని కొన్ని ప్రాంతాలు అట్టుడుకిపోతున్నాయని, అలాంటి చోట శాంతి నెలకొనాలని సీఎం కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. 2 వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని.. దీనిపై మాట్లాడటానికి ఎవరికీ ధైర్యం లేదని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక భారత భూభాగాన్ని కోల్పోయామని అన్నారు.మణిపూర్ లో అంతర్యుద్ధం జరుగుతోందని.. రెండు దళిత జాతులు ఉచకోతలు కోసుకుంటున్నాయని అన్నారు. ఖనిజ సంపద దోచుకునేందుకే రెండు జాతుల మధ్య చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఈ అంశంపై భారత బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవట్లేదని ప్రశ్నించారు. ఈ రెండు అంశాలపై పార్లమెంటులో లోతైన చర్చ జరగాలని అన్నారు.భారత దేశం లో జరుగుతున్న అప్రకటిత యుద్ధంలో కూడా శాంతి నెలకొల్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో గత ప్రభుత్వం తెలంగాణలో కొన్ని డిఫెన్స్ సంబంధించిన పరిశ్రమలకు అనుమతి ఇచ్చారని అన్నారు. సోషలిస్టు విదానంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని యాదవరెడ్డి నమ్మారని అన్నారు. పదవులకు అనుగుణంగా వారు ఎప్పుడూ నిర్ణయం తీసుకోలేదని.. తెలంగాణ ఏర్పాటుపై యాదవరెడ్డితో సోనియా చర్చించారని అన్నారు. యాదవరెడ్డి ఏనాడూ ఏ విషయాన్ని చెప్పుకోలేదని అన్నారు. శాంతి తనంతట తాను రాదని.. దానికోసం అందరం కృషి చేయాలని, క్షిపణుల కోసం కాకుండా శాంతి కోసం ఖర్చు చేయాలని యాదవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రచ్ఛన్న యుద్ధాలు కూడా శాంతియుతంగానే జరిగాయని అన్నారు. పార్టీలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, భారాస, భాజపా నేపథ్యాలున్న పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడో ప్రపంచ యుద్ధం జరుగుతుందేమోననే సంకేతాలు వస్తున్న వేళ శాంతిని కాంక్షిస్తూ ఆ పుస్తకం తేవడం ఆహ్వానించదగ్గ పరిణామమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి దంపతులను సీఎం సత్కరించారు.

## తక్షణమే అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- రావిర్యాల అంబేద్కర్ విగ్రహం నుంచి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ భారీ ర్యాలీ
- చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్



శంకర్ పల్లి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):

అంబేద్కర్ తమకు దేవుడితో సమానమని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీమ్ భరత్ అన్నారు. పార్లమెంటులో కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి సమక్షంలో రావిర్యాల అంబేద్కర్ విగ్రహం నుంచి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం భీమ్ భారత్ మాట్లాడుతూ అంబేద్కర్ పేరు బీజేపీ నేతలకు ఫ్యాషన్ అయితే, తమకు మాత్రం ఆరాధ్య దైవమన్నారు. రాజ్యాం గాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నిస్తోందని, మనుస్మృతి అమలు చేసేందుకు బీజేపీ, సంఘ్ పరివార్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన బీజేపీ తీరును ప్రజాస్వామ్య రీతిలో ఎండగడుతున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. నిత్యం రాజ్యాంగాన్ని తప్పుపట్టే బీజేపీ నేతలు.. ఇప్పుడు అంబేద్కర్ ను కూడా తూలనాడుతు న్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవడానికి బీజేపీపై కాంగ్రెస్ పెద్దఎత్తున పోరాడుతోం దని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, తోలకట్ట సత్యనారాయణ, చిలుకూరు రాజు, కుమార్, నవాబుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సభ్యులు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, ఎన్ఎస్‌యూఐ విభాగం నాయకులు, యువజన కాంగ్రెస్ విభాగం నాయకులు, మహిళా విభాగం నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, ఎస్టి, ఎస్సి, బిసి మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ బిజెపి 66, 67 బూత్ అధ్యక్షులుగా ప్రతాప్, శ్రీకాంత్

శంకర్‌పల్లి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మున్సిపల్ బిజెపి 66, 67 బూత్ అధ్యక్షులుగా ప్రతాప్, శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షుడు లోకేష్ యాదవ్ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్, లోకేష్, వెంకటేశం, శ్రీకాంత్, వికాస్, ఉదయ్, దివాకర్, సాయినాథ్, ఉన్నారు.



## చదువుకున్న మహిళలకు వర్క్‌ఫ్రమ్ హోమ్

మొదటి పేజీ తరువాయి

సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. చదువుకున్న మహిళలు గృహిణులుగా మిగిలిపోకూడదని, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయి. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని.. వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్‌లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు.

ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏమిటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశిరచారు.

## వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

- మార్కెట్ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్




వనపర్తి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):

వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని వనపర్తి మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు అధ్యక్షతన అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిజిటల్ విధానం ద్వారా వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చని అలాగే వర్చువల్ హియరింగ్ ద్వారా సకాలంలో సత్వర న్యాయం పొందవచ్చని సూచించారు. ఈ సేవల విషయంలో అందరూ అవగాహన కలిగి వినియోగం చేసుకోవాలని సూచించారు.

మార్కెట్లో ఏదైనా వస్తువు కొనేటప్పుడు తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీని చూడడంతో పాటు ఎమ్మార్పీ రేటును గమనించాలని వినియోగదారులకు సూచించారు. చిన్న గుండు సూది కొన్నా కూడా అందులో ఏమైనా మోసం జరిగితే వినియోగదారుల ఫోరంలో కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస యాదవ్ ఉపాధ్యక్షులు నగేష్, ఖలీల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. వెంకటేష్, సభ్యులు కృష్ణా బాలరాజు అంజి శివ శ్రీను రామకృష్ణ చక్రవర్తి నాయకులు కోళ్ల వెంకటేష్ కౌన్సిలర్ తిరుమల్ మధు డాక్టర్ భగవంతు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి

- టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్.
- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత



**పెద్దేముల్ డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందుర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో అంబేద్కర్ కు వినతిపత్రం అందజేసి.. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... పార్లమెంటులో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ.. ఆయనను మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని కోరారు. అదేవిధంగా పదవి నుండి తొలగించి, పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. అందులో భాగంగానే అంబేద్కర్ పై అమిత్ షా అణుచిత వ్యాఖ్యలు చేశారని వెల్లడించారు. అమీత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకుంటే దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నరసింహులు, ఏఎంసి డైరెక్టర్ ఇక్బాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల ఆనందం, కోళ్ల పెంటప్ప, రొంపల్లి మల్లయ్య, నక్క రాజారత్నం, పడగల్ల రవీందర్ ,షబ్బీర్, సాయిబాబా, ఎర్ర రవీందర్,శ్రీనివాస్ రెడ్డి,రాజు, మాజీ సర్పంచ్ ఎర్ర బాలప్ప, ఉప సర్పంచ్ గోపాలకృష్ణ,గోపాల్ ,పడగల్ల రవి, రాందాస్ ,అనంతప్ప, ఎల్లప్ప,అంజిళప్ప, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- బిపేదల పాలిట ఆపద్బాంధవుడు
- మానవత్వాన్ని చాటుతున్న
- ఏఎంసి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



**పెద్దేముల్ డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన వడ్డే అనంతయ్య కుటుంబానికి కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా అంత్యక్రియలకు అయ్యా ఖర్చులు మొత్తం తనే భరించారు. ఈ సందర్భంలో బాధిత కుటుంబాన్ని సందర్శించి, మృతదేహానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, మీకు ఎప్పుడూ ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ మేరకు నారాయణరెడ్డి చేస్తున్న చిరు సహాయాన్ని ప్రశంసిస్తూ పేదల పాలిట ఆపద్బాంధవుడుగా నిలుస్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. గ్రామంలో ఏ కుటుంబానికి ఇబ్బంది కలిగిన కుల మతాలకు అతీతంగా తనకు తోచిన చిరు సహాయాన్ని అందిస్తూ గొప్ప మానవత్వాన్ని చాటుకుంటున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తన వెంట గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండి మైపుస్, పీటర్ యాదప్ప,రాజు, ఎల్లప్ప,అనంతయ్య,శివప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండానే అక్రమంగా 50 ఎకరాల్లో చెట్లను నరికివేత

- స్థానికుల సమాచారంతో ఆడుకున్న ఫారెస్ట్ అధికారి



**కొండాపూర్ డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

వృక్షో రక్షితి రక్షిత అంటారు పెద్దలు కానీ రోజురోజుకు ఎలాంటి అనుమతులు లేకుండా 50 నుండి వందల ఎకరాల్లో చెట్లను నరికేశారు. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని మనసానిపల్లి గ్రామ సర్వేనెంబర్ 222, 150 తదితర సర్వే నెంబర్లలో దాదాపు 50 నుండి 100 ఎకరాల్లో ఫారెస్ట్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే కడప రవాణా దాదాపు రెండు మూడు సంవత్సరాల నుండి జరుగుతుంది. గ్రామ స్థానికుల ఫిర్యాదు మేరకు మంగళవారం ఫారెస్ట్ అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా నరికిన చెట్లను లారీ వాహనం నెంబర్ ఏ.పీ 29 టిబి8537 వాహనంలో అర్ధ రాత్రుల్లో (వేప,నమిలినేర,తుమ్మ)తదితర చెట్లను నరికినట్లు పరిశీలించి నరికేసిన నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని విచారణ తర్వాత పూర్తి విచారణ చేసి పెనాల్టీ వేయడం జరుగుతుందని సంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ అధికారి ఒక ప్రకటన తెలియజేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి మాట్లాడుతూ అనుమతులు లేకుండా చెట్లు నరికినట్లయితే ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెనాల్టీ ఎంత వేశారో పూర్తి వివరణ రావాల్సి ఉంది.

# వినియోగదారుల్లో చైతన్యం అవసరం

- న్యాయమూర్తి తనుజా రెడ్డి.




**విశాఖపట్నం, డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

నియోజకవర్గం ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగింది. ఆ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. స్వచ్ఛంద సంస్థ జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వ్యవస్థాపకులు ఎంవీఎల్ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా న్యాయమూర్తి తనిజా రెడ్డి, ఆహార భద్రత విభాగం నందజి, లీగల్ మెట్రోలజీ విభాగం రామారావు పాల్గొన్నారు. ఏపీ స్టేట్ చైర్మన్ బల్ల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ స్వచ్ఛంద సంస్థ స్థాపించి 11 సంవత్సరాలు 13 రాష్ట్రాలలో వినియోగదారులు హక్కుల్ని సంరక్షిస్తూ వివిధ సేవలు అందిస్తున్నామని ఆయన అన్నారు. న్యాయమూర్తి తనుజా రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల్లో చైతన్యం అవసరమని ఆమె కొనియాడారు. షేవింగ్ క్రీమ్ పది రూపాయలు అయినప్పటికీ ఒక రూపాయి అదనంగా వేసి వినియోగదారునికి వ్యాపారస్తుడు అమ్మకం చేయడం వలన వినియోగదారుడు చైతన్యంతో తనకు జరిగిన అన్యాయంపై పోరాడుతూ కౌన్సిల్లో ఫిర్యాదు చేశాడని ఆయనకు కౌన్సిల్లో న్యాయం జరిగిందని ఈ ఘటనపై 10.000 రూపాయలు అపరాధ రుసుము అమ్మకదారులపై అపరాధ రుసుము పడిందని ఆమె తెలియజేశారు. వినియోగదారులు కష్టాలే తప్ప అక్కడ జరిగిన క్రయవిక్రయాలతో సంబంధం ఉండదని ఆమె అన్నారు. ఈ అంశంపై యువతలో మరింత చైతన్యం రావాలని ఆమె కోరారు. 70 సంవత్సరాలు వృద్ధులు కూడా కౌన్సిల్లో ఫిర్యాదు చేసి వినియోగదారుల హక్కుల్ని ఉపయోగించుకున్నారని తెలిపారు. ఆహార భద్రత విభాగం ఫుడ్ కంట్రోలర్ నందజి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో ప్రజలందరూ ఈజీ మూవింగ్ అలవాటు పడిపోయారని ఆర్గానిక్ ఆహార పదార్థాలు సేవించడం మానేసారని కృత్రిమంగా ఇనిస్టెంట్ గా తయారయ్యే ఆహారాలు తినడం వలన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులుగా మారిపోతున్నారని ఆహార భద్రత నియమాలు ఏ వ్యాపారస్తుడు పాటించకపోవడంతో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ప్రతి వినియోగదారుడు ఆరోగ్యకరమైన ఆహారం సేవించి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా ధోరణి మలుచుకోవాలని ఆయన కొనియాడారు. హెూటల్లో నిబంధనలు పాటించేవారు ఎవరైనా ఎలాంటి సంస్థ పైన అయినా అధికారిక వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని ఫుడ్ కంట్రోలర్ ఆధ్వర్యంలో డైరెక్ట్ గా మీ ఫిర్యాదు చేరుతుందని తదనుగుణంగాచర్యలు చేపడతామని ఆయన కొనియాడారు. వ్యాపారస్తులు ఫుడ్ కోర్టులు ద్వారా ఆహారాల్లో ఎక్కువగా టెస్టింగ్ సాల్టు ఆర్టిఫిషియల్ కలర్లు వాడుతున్నారని అవి తినడం వల్ల వివిధ జబ్బులకు గురవుతున్నారని ఆయన అన్నారు. లీగల్ మెట్రోలజీ రామారావు మాట్లాడుతూ తూనికలు యంత్రాలు పరిశీలనలో బాధ్యత నెరవేరుస్తున్నామని ఎవరికైనా ఆ విషయంలో ఫిర్యాదు చేయాలంటే ఈ 0891-2799551. టోల్ ఫ్రీ నెంబర్ 1967 నెంబర్కి సంప్రదించాలని ఆయన అన్నారు. వినియోగదారున్ని వ్యాపారస్తులు పలు విధాలుగా మోసానికి గురి చేస్తారని అప్రమత్తగా ఉండాలని ఆయన అన్నారు. వినియోగదారుడుగా మీరు కౌన్సిల్లో ప్రశ్నించాలంటే క్రయవిక్రయాలకు సంబంధించిన బిల్లు తప్పనిసరి అని ఆయన అన్నారు. ప్రత్యేక కౌంటర్ ద్వారా సీజైనా పదార్థాలను చూపిస్తూ వినియోగదారుడు ఏ కోణంలో మోసపోతున్నాడో తెలియపరుస్తూ చైతన్యం కలిగించామని ఆయన అన్నారు. ఐరన్ దుకాణాలలోనూ, పండ్లు దుకాణాలలోనూ వినియోగదారులని ఎక్కువగా మోసాలకు గురి చేస్తున్నారని ఈ తరహా మోసాలు వెలుగులోకి వస్తున్నాయని తస్మాత్ జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు. వ్యవస్థాపకులు ఎం వి ఎల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ వినియోగదారులు హక్కుల్ని సంరక్షించేందుకు ఈ సంస్థను స్థాపించామని వినియోగదారులకు సేవలు అందిస్తున్నామని ఆయన అన్నారు. వినియోగదారుడు ఆరోగ్యకరమైన సమాజాన్ని ఎదుర్కునేంతవరకు వాళ్ళ హక్కులను సంరక్షించే కార్యక్రమంలో తమ వంతు పాత్ర వహిస్తామని ఆయన అన్నారు.కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నాగేశ్వరరావు, ఏపీ స్టేట్ చైర్మన్ బల్లా శ్రీనివాసరావు, ఏపీ స్టేట్ అబ్జర్వర్ విభాగం అవినాష్, ఆహార భద్రత అబ్జర్వర్ వాసు ,మీడియా విభాగం చైర్మన్ కమల్, పృద్వి , జిల్లా సెక్రెటరీ అప్పలరాజు (నాయుడు), మీడియా విభాగం సెక్రటరీ 9టీవీ మధు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మీడియా విభాగం నాగాల రాజేష్ ,మీడియా విభాగం కోఆర్డినేటర్ బలివాడ కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మనువాదుల గుండెల్లో తుపాకీ తూటా పెరియార్..డాక్టర్ భాను ప్రసాద్

**భద్రాచలం డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**



స్థానిక బిఆర్ అంబేద్కర్ హాస్పిటల్ నందు మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో సాంఘిక విప్లవ నేత పెరియార్ రామస్వామి 51 వ వర్ధంతి సందర్భంగా పెరియార్ చిత్రపటానికి నివాళి అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారులు సామాజిక ఉద్యమకారులు ప్రముఖ హేతువాది డాక్టర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ ప్రజలకు స్త్రీ లకు గౌరవం లేకుండా కులం, మతం పేరుతో ఏళ్ల నుంచి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై ఆత్మగౌరవ పోరాటం చేసిన వ్యక్తి పెరియార్ రామస్వామి అన్నారు. సమాజాన్ని కులాల పేరుతో విడదీసి, ఆత్మగౌరవం లేకుండా అవమాన పరిచిన మనువాదుల గుండెల్లో తుపాకీ తూటగా మారిన గొప్ప సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి అని కొనియాడారు. పేదలకు ఆత్మగౌరవం దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియార్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. ప్రతీ ఒక్కరు పెరియార్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు మేకల లత, ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, కార్యదర్శి కొప్పుల నాగమణి,కోట ప్రశాంతి, రమణమ్మ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, కొప్పుల తిరుపతి, భద్రాచలం పట్టణ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు,కొవ్వాల రవి, మేడ్చెర్ల లక్ష్మణ్, అంబోజి రత్నం, తదితరులు పాల్గొన్నారు

# కరెంటు చార్జీలు పెంపు పై వైఎస్ఆర్సీపీ పోరుబాట పోస్టర్ విడుదల

**విశాఖపట్నం, డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**



పోస్టర్ రిలీజ్ చేసిన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయ సాయిరెడ్డి, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు పార్టీ, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ముఖ్య నాయకులు.44 సంవత్సరాల అనుభవాన్ని ప్రజలను మోసం చేయడానికి ఉపయోగిస్తున్నారు..విజయ సాయి రెడ్డి పాయింట్స్.. పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా 27వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నాం.. మేము అధికారపక్షం కాదు ప్రతిపక్షం కాదు మేము న్యూట్రల్గా ఉన్నాము.. రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం ..మేము మొదటి నుండి చెప్తున్నం జెమిలి ఎన్నికలు వస్తాయని..జేపీసీలో నేను కూడా ఒక సభ్యుడుని.. జెపిసి ప్రతి రాష్ట్రంలోని పర్యటిస్తుంది ప్రతి రాజకీయ పార్టీని కలుస్తుంది..జెపిసికి పార్టీ వైఖరిని వైఎస్ జగన్ స్పష్టం చేస్తారు.. గుడివాడ అమర్నాథ్ మాజీ మంత్రి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపుమేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్త నిరసనలు..ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీల రూపాయి కూడా పెంచమని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచారు..అధికారులకు వచ్చిన ఆరు నెలల్లోనే 15 వేలకు కోట్లకు పైగా భారాన్ని మోపారు..వైయస్ జగన్ ఆదేశాల మేరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తాం..వచ్చే నెల నుంచి రూపాయిన్నర వరకు యూనిట్ పై భారం పడుతుంది.ఆరు నెలల కాలంలో 75 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారు..సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు..నాణ్యమైన విద్యుత్తు విద్య, వైద్యాన్ని అందిస్తామని చెప్పి నాణ్యమైన మధ్యాన్ని అందజేస్తున్నారు.

# బంటారం మండల కేంద్రంలో క్రిస్మస్ సందర్భంగా ఆట పోటీలు నిర్వహించారు

- గ్రామ ప్రజలందరికీ ఆహ్వానం పలికిన కమిటీ వైస్ ప్రెసిడెంట్.
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నుర్నంపల్లి నర్సిములు.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23( ప్రజాక్షేత్రం ):**



వికారాబాద్ జిల్లా బంటారం మండల కేంద్రంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం, మంగళ వారం రెండు రోజులు చిన్నలు మొదలుకొని పెద్దల వరకు భారీ ఎత్తున ఆట పోటీలు ఏర్పాటు చేయ డం జరిగింది. రంగురంగులతో సీరి యల్ లైట్లతో అలంకరించారు .మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ 25న జరగబోయే క్రిస్మస్ పండుగ వేడుకకు గ్రామస్తులకు ఆహ్వానం తెలుపడం జరిగింది.ఈ ఒక కార్యక్రమంలో కమిటీ వైస్ ప్రెసిడెంట్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నుర్నంపల్లి నర్సింలు, కమిటీ సభ్యులు, పి టీ లు నరేష్,మోహన్, అన్ని ఆటలు ఆడిపించి ఎంతగానో సంతోషపరిచారు.

# ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన సదస్సు




**పెద్దేముల్ డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత పైన మంగళ వారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం బాలయ్య మాట్లాడుతూ.. మహిళాలు ఆర్థిక అక్షరాష్యత మీద అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ క్రమంలో మహిళలు బ్యాంకుల దగ్గరకు వెళ్ళినప్పుడు, డబ్బులను ఏ విధంగా డిపాజిట్ చేయాలి, డిపాజిట్ చేయడం కోసం చెక్కులను ఏ విధంగా నింపాలి, అదేవిధంగా లోన్లు తీసు కునే విధానం, తిరిగి వాటిని బ్యాంకులకు ఏ విధంగా చెల్లించాలి అనే తదిత ర అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ మేరకు వికలాంగులకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక చేయూత గురించి సభ్యుల ఎంపిక, మండల సమాఖ్య ప్రతినెలా ఆర్థిక నివేదిక.. ప్రతి సంఘానికి రూ.20 లక్షల వరకు రుణాలు తీసుకోవాలని దాంతో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందా లని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సుజాత, మండల సమాఖ్య సిబ్బంది, సీసీలు, వివిధ గ్రామాల అధ్యక్షలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి

# 46.48 కోట్లు మంజూరు

- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి 46.48 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వనపర్తి జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మంజూరైన నిధులతో విద్యుత్ స్తంభాల మార్పు, లైన్ల షిఫ్టింగ్, ఉప కేంద్రాల ఏర్పాటు, 11 కె.వి లైన్లో పాడైన స్తంభాల షిఫ్టింగ్ వంటి అనేక సమస్యలకు నిధులు ఉపయోగించనున్నట్లు ఆయన తెలిపారు. వనపర్తి నియోజకవర్గం దినదినా భివృద్ధి చెందుతున్న క్రమంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. నిధుల మంజూరుకు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి లు కృషి చేశారని వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
బుధవారం 25 డిసెంబర్ 2024

## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను

# మంత్రి పదవినుంచి తొలగించాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్24( ప్రజాక్షేత్రం):**

పార్లమెంట్ సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎ ఐ సి సి అధ్యక్షులు మల్లికార్జున్ ఖరియ మరియు లోక్సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాలతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పరిగి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు.%ఎఖదీ% పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించి,అనంతరం కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గురించి భారత జాతిని అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు చేశారు.భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర వహించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు వారి గురించి చులకన చేసి మాట్లాడడం అనేది చాలా బాధాకరమైన విషయం... నరేంద్ర మోడీ అమిత్ షా ఇద్దరు తోడు దొంగలు, మోడీ అమిత్ షా కలిసి దేశ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారు.దానిలో భాగంగానే అంబేద్కర్ ని ఈ విధంగా చులకన చేసి మాట్లాడుతున్నారు.ఈ నిరసన కార్యక్రమం కేవలం ప్రారంభం మాత్రమే ఇంక ముందు ముందు చాలా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.కలెక్టర్ వినతిపత్రం అందించి దేశవ్యాప్తంగా ఉన్న డిసిసిల ద్వారా వినతి పత్రాలను కలెక్టర్ల ద్వారా భారత రాష్ట్రపతికి అమిత్ షా ని మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలి అని డిమాండ్



చేస్తున్నామని అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ అధ్యక్షులు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్.అర్ధ.సుధాకర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి.రాజేష్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ మంజులరమేష్ ,సీనియర్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,మార్కెట్ చైర్మన్ లు,కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## డిసెంబర్ 26న ఎస్సీ వర్గీకరణ అమలు కోసం బహిరంగ సభను జయప్రదం చేయండి

- ఎంఆర్పిఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాలు..
- ఎంఆర్పిఎస్ నాంపల్లి మండల అధ్యక్షులు బుషిపాక నరేష్

**నాంపల్లి డిసెంబర్ 24 (ప్రజాక్షేత్రం):**



డిసెంబర్26 న ఎంఆర్పిఎస్, మరియు అన్ని అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం...ముఖ్య అతిథి మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారు. సమయం ఉదయం 11 గం. లకు స్థలం శుభశ్రీ గార్డెన్ ,లో తుకుంట, అల్వాల్, సికింద్రాబాద్ మండలం ప్రతి గ్రామం నుండి ఎం.ఆర్.పి.ఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాలు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాం.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

- పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి డిసెంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, క్రిస్టియన్ సోదర సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, నీతి, ప్రేమ, దయ కరుణ లతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పర్వదినం ను పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీ మణులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అదేవిదంగా పండుగను భక్తి శ్రద్దలతోజరుపుకోవాలని చాలా పవిత్రమైన పండుగ అని పండుగ ను చక్కటి వాతావరణం లో శాంతి యుతంగా కుటుంబ సభ్యుల మధ్యఆనందాయకంగా, సంతోషకరంగా జరుపు కోవాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా క్రిస్మస్ పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి చర్చిల వద్ద అన్ని రకాల వసతులు కలిపించాలని, ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడంజరిగినది. ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో పండుగ నిర్వహించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లను చేయాలనీ గాంధీ అధికారులను ఆదేశించారు. అన్ని మతాల వారి పండగలకు ప్రధాన్యతనిస్తూ సోదరభావంతో ఐక్యమత్యానికి ప్రతీకగా ముందుకు వెళ్తున్నారనీ తెలియచేసారు. క్రిస్మస్ సోదర సోదరి మనులకు కిస్టమస్ శుభకాంక్షలుతెలియచేస్తునని ,అర్హులైన ప్రతి పేద వారికీ అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

## 74వ వార్డ్ దయాల్‌నగర్ లోవ విస్తృతంగా పర్యటించిన. ఎమ్మెల్యే పల్లా మరియు జెడ్ సి శేషాద్రి



**గాజువాక, డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

గాజువాక జోన్ 74 వ వార్డు దయాల్ నగర్ వద్ద గడిచిన కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల వలన కొండ చర్య విరిగి దెబ్బతిన్న ఇంటి ని పరిశీలించి ఆ కార్యక్రమంలో పాల్గొన్న గాజువాక జోనల్ కమిషనర్ %౧% .శేషాద్రి గారికి మరియు ఇంజనీరింగ్ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఇటువంటి సంఘటన పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని. ప్రభుత్వ పరంగా తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న మంచినీటి పైప్ లైన్ యుద్ధ మరమ్మత్తులు చేసి ప్రజలకు రక్షిత మంచినీటి అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్.. 74వ టిడిపి నాయకులు పల్లా రమణ. 74వ అధ్యక్షులు జాజుల గంగరాజు. దువ్వి శీను ప్రధాన కార్యదర్శి. టిడిపి నాయకులు.. గొరుసు .గురునాథ్. కోనేటి శ్రీను. సరగడం సంతోష్. గండి కాశి. నారాయణరావు. నాగేష్. మరియు ఇంజనీరింగ్. రెవిన్యూ.. పోలీస్ సిఐ మరియు. వార్డు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

- అలరించిన సెమీ క్రిస్మస్ వేడుకలు
- మతసామరస్యానికి ప్రతీక మన భారతదేశం
- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు...





**నాంపల్లి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

మతసామరస్యానికి ప్రతీక మన భారత దేశ మని ట్రస్మా జిల్లా అధ్య క్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీని వాసులు అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థ లలో మంగళ వారంనా డు సెమీ క్రిస్మస్ వేడుక లను ఘనంగా నిర్వ హించారు. శాంతా క్లాజ్ వేషధారణ లో ఉన్న విద్యార్థులు కేక్ కట్ చేసి చాక్లెట్లను విద్యార్థులకు పంచారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని, ఇక్కడ అన్ని మతాల ప్రజలు కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో కలిసి మెలిసి ఉంటారని, అందుకనే ప్రపంచ దేశాలన్నీ భారతదేశాన్ని మరియు భారతీయులను గౌరవిస్తారని అన్నారు. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. దేవుని స్మరిస్తూ, ప్రేమను పంచడం ద్వారా శాంతి, సోదర భావం పెంపొందుతుందన్నారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గాన్ని మానవాళి అనుసరించాలని, ఇతరుల పట్ల ప్రేమ, దయ, కరుణ, దానగుణం, సామరస్య విలువలు కలిగి ఉండాలన్నారు. క్రిస్మస్ తాత వేషధారణలో వున్న విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, చిల్కూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## విధులపట్ల నిర్లక్ష్యం కనబరుస్తున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్

- కలెక్టర్‌కు ఆర్.టి.ఐ అంటే అంత అలుసా... ?

**కరీంనగర్ డిసెంబర్ 24 (ప్రజాక్షేత్రం):**



కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి మేడం కోరిన ఆర్.టి.ఐ. సమాచారము ఇవ్వడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా పరిగణనలోకి తీసికొని శాఖా పరమైన చర్యలు గైకొనాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య ఒక ప్రత్యేక ప్రకటన లో ఆరోపించారు. ఈ విషయములో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి మేడం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. డీఈవో-కరీంనగర్ జనార్ధన్ రావుకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు, పుట్టిన తేదీ, సర్వీస్ బుక్ (సేవా పుస్తకం), వేతన వివరాలు,ఆదాయపు పన్ను(ఐ.టి) చెల్లింపులు, డీఈవో-ఆఫీస్ కు మంజూరు కాబడిన నిధులు తీర్మానాలు, యుసీ లు,



ఆర్.టి.ఐ ద్వారా కోరితే తీవ్ర అణచి వేతకు గురి చేయడం విశేషం. డీఈవో-కరీంనగర్ జనార్ధన్ రావు కు అండగా ఉండడం గమనార్హం. నాలుగు సంవత్సరములు కరీంనగర్ జిల్లాలోనే డీఈవో గా సి.హెచ్.వి.ఎస్ జనార్ధన్ రావు బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో "డీఈవో ఆఫీస్- ఫండ్స్" (లెక్కలు) బహిర్గతం చేయడం లేదు. హైకోర్టు దాకా వెళ్లితే తప్ప కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి మేడంపని చేయడం లేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం (సి.ఎస్.శాంతకుమారి) ఆర్.టి. ఐ. కమీషన్, యస్.సి, యస్.టీ కమీషన్,విద్యా శాఖ ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి కోరిన ఆర్.టి.ఐ సమాచారం ఇప్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం.రాజయ్య "డిమాండ్" చేశారు.

## అసత్య ప్రచారాలు పోస్ట్ చేసిన వారిని శిక్షించాలి

**వలిగొండ డిసెంబర్ 24 ( ప్రజాక్షేత్రం న్యూస్)**

సోమవారం రాత్రి వాట్సాప్ గ్రూప్ లో బిగ్ టీవీలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి మీద ఆధారాలు లేకుండా కించపరిచే విధంగా అసత్యపు ప్రచారం వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వలిగొండ పోలీస్టేషన్‌లో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారువారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని 10 సంవత్సరాలు ఏలాంటి మచ్చ లేకుండా ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకుపోయిన వ్యక్తి ఎక్కడ కూడా ఒక గజం జాగకాని కబ్జా చేసినట్టు నిరూపించి వార్త ప్రసారం చేయాలి కానీ ఎలాంటి వాస్తవాలు లేని విషయాన్ని వాస్తవంగా చిత్రీకరించి చూపించడం మరియు కనబడుటలేదు అని అసత్యపు ప్రచారాలు అని కుట్రపూరితంగా ఈ వార్తను చూపించారు .లగచర్ల రైతులకు సంఘీభావంగా భువనగిరి పట్టణంలో జరిగిన వినతి పత్రం కార్యక్రమానికి మరియు రైతుల కు రైతుబంధు ఇవ్వాలని మీడియా సమావేశం ఏర్పాటు చేయడం మరియూ భువనగిరి పట్టణంలో దీక్షా దివాస్ కార్యక్రమంలో మరియు రాష్ట్రస్థాయిలో రెసిడెన్షియల్ హాస్టల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న దానిని దృష్టిలో పెట్టుకొని భువనగిరి పట్టణంలోని రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించడం మరియు ఇందిరా పార్క్ లో జరిగిన త్రిబుల్ ఆర్ కు వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నా లో రైతులకు మద్దతుగా



ఇలా అనేక కార్యక్రమంలో పైళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొంటున్నప్పటికీ కనబడటం లేదు అని కావాలని బిగ్ టీవీ వారు అసత్యపు ప్రచారాన్ని చేయడం సరైన పద్ధతి కాదని మీరు రానున్న రోజుల్లో ఇలాంటి అసత్యపు ప్రచారాలు చూయిస్తే మీ టీవీ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి మండల మాజీ అధ్యక్షులు డేగల పాండు మాజీ ఎంపీటీసీ ఎడ్ల నిరంజన్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఎండి అప్రోజ్ మండల యూత్ అధ్యక్షులు పల్సం రాజు బీసీ సెల్ అధ్యక్షులు ఐటిపాముల ప్రభాకర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెల్లి శాంతికుమార్ కళ్లెం మారయ్య మాజీ సర్పంచులు కొమురెల్లి బాలకృష్ణ కంచనపల్లి రమేష్ జక్కుల శంకరయ్య సంఘం యాదగిరి ఆవుల నర్సిమ్మ, నాయకులు ఈతాప నరసింహ పోలేపాక సత్యనారాయణ బుడిగే లింగస్వామి ఎలిమి కన్నె వెంకటేష్ సోమనబోయిన సతీష్ విష్ణు చారి మొటే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ కేకుల పంపిణీ

**కొండాపూర్ డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

కొండాపూర్ మండల గ్రామాలలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలంగాణ ఇండస్ట్రియ ల్ చైర్మన్ నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మంగళవారం ప్రతి చర్చికి కేకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో కొండాపూర్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు దాస్, కాంగ్రెస్ నాయకులు అనిల్, మామిడిపల్లి అనిల్, తలారి రాజు తదితరులు గ్రామాల్లో తిరిగి కేకులు పంపిణీ చేశారు.



## మండలంలో ఫశుగణన సర్వే

- మండల పశు వైద్యాధికారి దస్తగిరి.



**సిరివేళ్ళ డిసెంబర్ 24(ప్రజా క్షేత్రం):**

సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల, రాజనగరం, గుంపర్ మాదిన్నె, జీనేపల్లి, ఖాదర్బాదర, వెంకటేశ్వర పురం, సిరివెళ్ల గ్రామాలలో పశుగనణ కార్యక్రమం జరుగుతూ ఉందని పశువైద్యాధికారి దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి పశువులను లెక్కించి రిజిస్టర్ చేయడం జరుగుతుందనీ అన్నారు . ఆవులను బర్రెలను, ఎద్దులు, కోళ్లు, లెక్కించడం జరుగుతుందన్నరు. ఈ యొక్క కార్యక్రమం 2025 ఫిబ్రవరి నెల ఆఖరు వరకు సర్వే కార్యక్రమం నిర్వహిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి, శ్రీకృష్ణ దేవరాయ రెడ్డి, రాజనగరం, తులసమ్మ ఎర్రగుంట్ల, విజయమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోపులారం అంగన్వాడి కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు




**కొండాపూర్ డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని చర్ల గోపులారం గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా చిన్నారులతో టీచర్లు కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. క్రిస్మస్ తాత వేషధారణ వేసి చిన్నారులు ఆటపాటలతో చిందులేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనసూయ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# 15వ రోజు సమ్మె

- సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం




**భద్రాచలం, డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో నేడు ఉద్యోగులు సమ్మెలో భాగంగా భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని స్వామివారికి వినతిపత్రాన్ని అందజేశారుముందుగా ఉద్యోగస్తులందరూ భద్రాచలం పట్టణంలో మహా ర్యాలీ నిర్వహించి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం ఉద్యోగస్తులందరూ స్వామివారిని దర్శించుకుని మా న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి గారు కరుణించి వెంటనే మాకు రెగ్యులర్ చేయాలని మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆరోగ్య భద్రత కల్పించాలని మరణించిన కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్ చందు మహిళా అధ్యక్షురాలు ఏం తులసి కార్యనిర్వాహక అధ్యక్షులు సిద్దయ్య సలహాదారులు వనమా సురేష్ కవిత, పార్వతి రామారావు విజయ్, గోపి ,అర్జున్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి ద్వారా 7,95,000/-

# విలువైన చెక్కులు పంపిణీ



**దమ్మపేట డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని గుండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు నిర్వహించిన ప్రజాపాలనకు అశ్వారావుపేట నియోజకవర్గంలో వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం దమ్మపేట గ్రామానికి చెందిన భూక్య ఏసు గారి కుమార్తె అత్యవసర సర్జరీ కోసం ఏడులక్షల యాభైవేల రూపాయలు, అదే గ్రామానికి చెందిన జక్కా వెంకటేశ్వరరావు గారికి చికిత్స కోసం నలభై ఐదువేల రూపాయల ఎల్ఓసీ చెక్కులను అందించి హైదరాబాద్ ఉచిత ట్రీట్మెంట్ కోసం పంపించారు.

# ఓణిల వేడుకలో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ



**ములకలపల్లి డిసెంబర్24 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలో ముత్యాలంపాడు గ్రామంలో తాటి లక్ష్మణ్-రాజమ్మ(టీచర్)గారి కుమార్తె లాస్య ఓణిల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గారు ఈ కార్య క్రమంలో తాండ్ర బుచ్చిబాబు గారు, బైటి రాజేష్ గారు, వాడే నాగరాజు గారు, తాటి రాజారావు గారు, కుంజా రాజారావు గారు, కుంజా వెంకటేష్ గారు, ఉకే రవి గారు,గాదెగోని వెంకటేష్ గౌడ్ గారు, తాటి ప్రవీణ్ గారు, పామర్తి గోపి గారు,రవి గారు, వసంత్ గారు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**వలిగొండ డిసెంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

మండలంలోని వెలువర్తి గ్రామానికి చెందిన గుండు మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కావడం వలన వారికీ వైద్య ఖర్చుల నిమిత్తం చముడాల నర్సింగ్ యాదవ్ 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామి కలుకూరి చంద్రయ్య కలుకూరి శంకరయ్య కలుకూరి బాలరాజు ఉక్కుర్తి శ్రీను ఎడవల్లి మల్లేశం బత్తెపు శేఖర్ బత్తేపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచరుల ఆటకట్టించిన వికారాబాద్ జిల్లా పోలీసులు

- కటకటాల్లోకి అంతర్‌రాష్ట్ర దొంగలు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



**వికారాబాద్,ప్రతినిధి డిసెంబర్ 24 ( ప్రజాక్షేత్రం):**

ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని పక్కా స్కెచ్ వేసి చైన్ స్నాచింగ్ చేయడంలో దిట్ట. ఒకవేళ దొరికితే తప్పించుకునేందుకు అన్ని పెప్పర్ స్ప్రే.. కత్తితో దాడి చేసేందుకు ప్రిపేర్ అవుతాడు. ఈ ఖతర్నాక్ దొంగపై కర్ణాటకతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కేసులు నమోదయ్యాయి. ఈ అంతర్ రాష్ట్ర దొంగతో పాటు సహాయకుడుగా వచ్చిన మైనర్ బాలున్ని వికారాబాద్ పోలీసులు అరెస్టు చేసి కటకటాల్లోకి పంపారు. ఈ కేసుకు సంబంధించిన విషయాలను మంగళవారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మీడియాకు వెల్లడించారు.ఈనెల 22న వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట్, వికారాబాద్ పోలీస్టేషన్‌లో పరిధిలో మహిళల నుంచి చైన్ స్నానింగ్ ఘటనలు జరిగాయి. అదేరోజు కుల్కచర్లలో చైన్ స్నానింగ్‌కు యత్నించగా విఫలయత్నం అయ్యింది. ఈ ఘటనల్లో ఆయా పోలీస్టేషన్‌లలో బాధితులు ఫిర్యాదు చేయగా కేసులు నమోదయ్యాయి. రెండు రోజుల్లోనే 3 కేసులు నమోదు కావడంతో పోలీసులు చాలెంజ్‌గా తీసుకుని ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ముమ్మరం చేశారు. సాంకేతిక ఆధారాలు, సీసీపుటేజీల ఆధారంగా చోరీలకు పాల్పడింది కర్ణాటక రాష్ట్రంకు చెందిన ఎండీ జావిద్‌గా గుర్తించారు. అతనితో పాటు ఓ మైనర్ బాలుడు కూడా ఉన్నట్లు గుర్తించారు. పక్కా సమాచారంతో బీధర్ జిల్లా, హుంనాబాద్ తాలూకా లోని తేజస్ లాడ్జ్ వద్ద వికారాబాద్ సిసిఎస్ పోలీస్ అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు.ఆ సమయంలోనే చోరీలకు ప్లాన్ నిందితుడు జావిద్ చోరీలు చేసేందుకు ప్రత్యేక మైన శైలిని అవలంభిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తనతో పరిచయం ఉన్న ఆరిఫ్, మేరాజ్, అర్షాద్, రశీద్ పటేల్, ఆఫ్రోజ్, వజీద్, సమీర్, రవూఫ్, అర్బస్ లలో ఎవరినైనా ఒకరిని తోడుగా తీసుకొని వచ్చి నేరాలకు పాల్పడుతాడు. ఒంటరిగా వాకింగ్ చేసే మహిళలు, ఆరుబయట కూర్చున్న మహిళలను, కిరాణా కొట్టులలో ఉన్న మహిళలనే లక్ష్యంగా చేసుకుంటారు. వీరిలో ఒక నేరస్తుడు బైక్ నడిపిస్తాడు ఇంకొక నేరస్తుడు వెనకాల కూర్చొని మహిళల మెడలో ఉన్న బంగారం గొలుసులను స్నాచింగ్ చేసుకొని పారిపోతారు.ఎవరైనా వారిని ఎదిరిస్తే వారి కళ్ళలో పెప్పర్ స్ప్రే కొట్టి, వేట కొడవలితో బయపెట్టి పారిపోతారు. ఇట్టి నేరస్తులు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకే దొంగతనాలకు పాల్పడుతారు. ఆదివారం రోజున ఎలాంటి నేరాలకు పాల్పడరు.ఇలా తప్పించుకుంటారు..నేరస్థులు నేరాలకు పాల్పడిన తర్వాత చాలా చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటారు. ఇన్ని నేరాలకు పాల్పడి కూడా కేవలం రెండు సార్లు (ఇది రెండవ సారి ) మాత్రమే పోలీసులకు చిక్కినారు. నేరస్తుడు నేరం చేసిన వెంటనే పోలీసులకు చిక్కకుండా వెంటనే తాము వాడిన బైక్ యొక్క నెంబర్ ప్లేట్ మరియు తాము వేసుకున్న బట్టలను మార్చేస్తారు. టెక్నికల్ గా కూడా పోలీస్ లకు చిక్కకుండా నిందితులు ఎప్పటికప్పుడు తన సెల్ ఫోన్ లు, సిమ్ కార్డ్స్ మార్చుకుంటూ, తమ సెల్ ఫోన్ నుండి ఎవరికి కూడా డైరెక్ట్ గా కాల్స్ చేయకుండా జాగ్రత్తపడుతారు. దారిన పోయే అమాయకులతో మంచిగా మాట్లాడుతూ వారి మొబైల్




ఫోన్ తీసుకొని వారి ఫోన్ నెంబర్ తో నేరస్థులు తమ సెల్ ఫోన్ లో వాట్సాప్ ఏర్పాటు చేసుకొని వాడుతారు.తమ సెల్ ఫోన్ లోని ఇంటర్నెట్ తో కాకుండా తమ ఇతర మొబైల్ లోని హాట్ స్పాట్ తో వీళ్ళు ఇంటర్నెట్ కనెక్ట్ చేసుకొని వాడుతారు. మరియు నేరాలు చేయడానికి వచ్చే ముందు 100 కిలోమీటర్స్ దూరంగా ఉన్నప్పుడే తమ సెల్ ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసుకొని వచ్చి, నేరం చేసిన తర్వాత తిరిగి 100 కిలోమీటర్స్ దూరం వెళ్ళిపోయి తమ సెల్ ఫోన్ లను నేరస్థులు స్విచ్ ఆన్ చేసుకుంటారు.

### జైలుకెళ్లినా మారని బుద్ధి..

2020 సంవత్సరం లో నిందితుడు ఎండీ జావిద్ చర్లపల్లి జైలు(జుడిసియల్ కస్టడీ )లో ఉన్నపుడు కరోన బారిన పడ్డాడు. గాంధీ హాస్పిటల్ చికిత్స అందిస్తుండగా అక్కడి ఎస్కార్ట్ పోలీస్ సిబ్బంది కండ్లు కప్పి, పోలీసులకు చిక్కకుండా అక్కడి నుండి పారిపోయాడు. అప్పట్లో చిలకల గూడ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి పట్టుకొని రిమాండ్ చేయగా జైలుకు వెళ్లాడు. అప్పటి నుండి జైలులో ఉండి 2022 నవంబర్ లో 2%అం% సెషన్స్ జడ్జ్ , బిధర్ (సిట్టింగ్ ఏట్ బసవకళ్యాన్) కోర్ట్ నుండి బెయిల్ తీసుకొని బయటకి రావడం జరిగింది. మళ్ళీ కోర్ట్ కు వెళ్ళాక పోవడం తో అట్టి కోర్ట్ లో ఎన్ బి డబ్ల్యు పెండింగ్ లో ఉంది. నిందితుని పైన కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రం లోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్ నగర్, మెదక్ మరియు రంగారెడ్డి జిల్లాలలో మొత్తం కలిపి సుమారు 150 కేసులు నమోదై ఉన్నాయి.

### ఆబరణాల రికవరీ, కత్తి స్వాదీనం

వికారాబాద్ పిఎస్ లో నమోదు అయిన కేసులలో 2.5 తులాల గోల్డ్ చైన్, సదాశివపేట్ పిఎస్ పరిధిలోని కేసులో 4 తులాల గోల్డ్ చైన్, జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కేసులోని 3.5 తులాల గోల్డ్ చైన్ లను మొత్తం సుమారు రూ. 7,80,000ల విలువైన 10 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నేరస్తుల నుండి రెండు పెప్పర్ స్ప్రేలు, వేటకొడవలిలను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది. పై కేసులను ఛేదించిన పోలీసు అధికారులు సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బలవంతయ్య, అన్వర్ పాషా, హెచ్ సి ఎస్ చెన్నయ్య గౌడ్, జయవర్ధన్, శివకుమార్, పి సి ఎస్ క్రిష్ణ రెడ్డి, రాఘవేంధర్ రెడ్డి, అంజప్ప, రామకృష్ణలను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అభినందించారు. వారికి రివార్డ్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గ్రామసభ తీర్మానం ద్వారానే కేటాయింపులు జరపాలి

- డబల్ బెడ్ రూమ్ కేటాయింపులపై హైకోర్టులో పూనం ప్రదీప్ కుమార్ ఫిర్యాదు
- నిబంధనలు పాటించలేదన్న హైకోర్టు న్యాయవాది పీ వీ కృష్ణమాచారి
- సోమవారం ముగిసిన వాదనలు
- ఇష్టం వచ్చిన కేటాయింపులు చెల్లవు
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి వెల్లడి



**భద్రాచలం, డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):-**



భద్రాచలం పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులపై సోమవారం ఉదయం హైకోర్టులో వాదనలు జరిగాయి ప్రముఖ సీనియర్ హైకోర్టు న్యాయవాది పీ వీ కృష్ణమాచారి తన వాదనలు వినిపించారు. గతంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఆ లిస్టును కాదని మళ్లీ కొత్తగా లిస్టు తయారుచేసి గ్రామ సభ నిర్వహించకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇది చట్ట విరుద్ధమని, దీనివలన గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వాదనలు విన్న న్యాయమూర్తి డబల్ బెడ్ రూమ్ పథకంలో లబ్ధిదారులను పీసా చట్టం ప్రకారం గ్రామసభ తీర్మానం ద్వారా కేటాయింపులు జరపాలని అందులో పిటిషనర్లకు కూడా అవకాశం కల్పించాలని ప్రభుత్వాధికారులు జిల్లా కలెక్టర్, తహసిల్దార్, గ్రామపంచాయతీ అధికారులకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాచలం పట్టణంలో రెండవ విడతగా ప్రభుత్వం 250 ఇండ్లు కేటాయించగా 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం పూర్తయింది. అందుకుగాను 2023 వ సంవత్సరంలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి భద్రాచలం తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పలుమార్లు విచారణ చేసి 150 మంది లబ్ధిదారులను ఫైనల్ లిస్టు తయారుచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారికి నివేదించడం జరిగింది. తాసిల్దార్ భద్రాచలం ప్రొసీడింగ్స్ ఆర్ సి నంబర్. సీ/124/2023.తేదీ 05-06-2023 ను అమలు చేయకపోవడం ద్వారా తమకు అన్యాయం జరిగిందంటూ రిట్ పిటిషనర్స్ పూనమ్ ప్రదీప్ కుమార్, బచ్చుల మల్లేశ్వర రావు, పాతులూరి కవిత, పసుపులేటి చాముండేశ్వరి, సున్నం మంజుల ఇంకా145 మంది లబ్ధిదారులను కలిపి ఎంపిక చేసినప్పటికీ వారికి ఇండ్లు కేటాయించకుండా సుమారు సంవత్సర రోజుల నుండి ఎప్పటికప్పుడు మీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మీకు ఇస్తామని చెబుతూ రాజకీయ ఒత్తిడిల వలన మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వలేదు. రాజకీయ స్వార్థంతో మరలా కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసి రహస్యంగా వారికి ఇండ్లను అప్పజెప్పే పనిలో అధికారులు ప్రయత్నిస్తుండగా సదరు రిట్టు పిటిషనర్ దారులు పూనం ప్రదీప్ కుమార్, బచ్చుల మల్లేశ్వర రావు ఇతరులు హైకోర్టును ఆశ్రయించి డబ్ల్యు పీ నం 35983/2024 ను దాఖలు చేయగా తెలంగాణ రాష్ట్ర గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కర్ రెడ్డి బెంచ్ ముందు విచారణకు రావడం జరిగింది. న్యాయమూర్తి పిటిషనర్ల వాదనతోపాటు ప్రభుత్వ తరపు గవర్నమెంట్ ప్లీడర్ (జి పీ రెవిన్యూ ) వాదనలు విని మొదట ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మరో కారణంతో గ్రామసభ నిర్వహించకుండా మరల లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, ఈసా గ్రామసభ నిర్వహించి గ్రామసభ మెజార్టీ తీర్మానం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని చట్ట పరిధిలో చేయాల్సిన పనిని ఇష్టం వచ్చినట్లు చేయడం కుదరదని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది మాట్లాడుతూ (జి పీ రెవిన్యూ ) గోదావరి వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలపగా దానికి న్యాయమూర్తి స్పందిస్తూ గత సంవత్సరం ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇప్పటికీప్పుడు వీరికి ఎలా ఇస్తారని ఆయన అన్నారు. దానికి దీనికి సంబంధం లేదని తెలిపారు పిటిషనర్లు తమ అభ్యర్థనను గ్రామసభ ఏర్పాటు చేసినప్పుడు సమర్పించాలని, పిటిషనర్ల అభ్యర్థనను పరిగణలోనికి తీసుకొని పరిశీలించి మూడు నెలల లోపు తగిన కేటాయింపులు చేయాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు హైకోర్టు న్యాయవాది శ్రీ కృష్ణమాచారి తెలిపారు

## తమ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సూచన మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్, బీపీ, టీబీ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం182 మంది శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోగా 27 మందికి డయాబెటిస్ నిర్ధారణ అయినట్టు, పదిమందికి బీపీ నిర్ధారణమైనట్లు, టీబి ఎక్సరే 113 మందికి చేయగా మూడు అనుమానిత కేసులు నమోదైనట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లేని శ్రీనివాసులు, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, సాయినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలకు ఆకర్షితులై

### - సానికె ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు బిజెపిలో చేరిక
### - మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**శంకర్ పల్లి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు బిజెపిలో చేరుతున్నారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప రెడ్డి గూడ, సింగపురం వార్డులకు చెందిన యువత సానికె ప్రవీణ్ ఆధ్వర్యంలో 50 మంది బిజెపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలకు సమర్ధ పాలన అందిస్తున్న బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్న, మున్సిపల్ అధ్యక్షుడు సురేష్, ఆడెపు నర్సింలు, మున్నూరు లోకేష్, మంగలి రాము, మంగలి ప్రవీణ్, బొమ్మన్న గారి సత్యనారాయణ, కావలి మహేష్, అయ్యవారి ప్రవీణ్, చందిప్ప శేఖర్, సాయిప్రసాద్, సతీష్, రాజశేఖర్రెడ్డి ఉన్నారు.

## ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండ్ల దేవన్ననాయుడు


**వనపర్తి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వనపర్తి పట్టణానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నేత మండ్ల దేవన్న నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర చైర్మన్ డా"చిమ శ్రీనివాస్ మండ్ల దేవన్నానాయుడుకు మంగళ వారం నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం కొరకు 2002 నుండి ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో చురుకుగా పాల్గొని కీలకపాత్ర వహించి ఎన్నో కష్టాలకు ఓర్చుకొని ఉద్యమంలో పాల్గొన్నందుకు రాష్ట్ర కమిటీ గుర్తించి దేవన్న నాయుడును వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు స్వరాష్ట్రం కోసం తన జీవితాలను, సమయాన్ని, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించారని తెలిపారు. తన నియమకానికి సహకరించిన వనపర్తి జిల్లా ఉద్యమకారులకు, తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ కు రాష్ట్ర కన్వీనర్ వనపర్తి గద్దర్ రాజారామ్ ప్రకాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో ఉద్యమకారుల ఐక్యత హక్కుల సాధన కోసం మరింత కృషి చేస్తానని దేవన్న నాయుడు తెలిపారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య


**నిజామాబాద్ డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**



ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మాక్లూర్ మండ లంలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మాక్లూర్ మండలం మాణిక్ భండార్ గ్రామానికి చెందిన నీలం రాజు(25) 11 నెలల క్రితం వివాహం అయింది. నెల రోజుల క్రితమే కొడుకు పుట్టా డు. మంగళవారం ఉదయం దాస్ నగర్ శివారులో చెట్టు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న మాక్లూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.


# అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలి

### - డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్



**వనపర్తి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

భారతీయ జనతా పార్టీకి చెందిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమాన పరుస్తూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ, ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా కూటమి సభ్యులు ప్రజల సమస్యల మీద మణిపూర్ లో జరుగుతున్న దాడుల మీద పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేస్తే జవాబు లేని అధికార పార్టీ బిజెపి నాయకులు భారత జాతి ముద్దుబిడ్డ బహుజనల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్ అంబేద్కర్ అని తలిచే కంటే భగవంతుని తలచుకుంటే పుణ్యం వస్తుందని వ్యంగ్యంగా మాట్లాడడం సరికాదన్నారు. బిజెపి నాయకులు మనువాదాన్ని నింపుకొని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పిస్తారే కానీ ప్రేమతో ఏ రోజు నివాళులు అర్పించలేదని గట్టిగా విమర్శించారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో కొనసాగుతూ రాజ్యాంగం రాసిన వ్యక్తిపైనే విమర్శ చేయడం బిజెపి నాయకుల మూర?త్వానికి నిదర్శనం అని విమర్శించారు. సామాన్యుల హక్కులను కాపాడేందుకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడకుండా ప్రజాస్వామ్యవాదులు ముందుకు కదిలి వారి కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి మతాన్ని అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుతున్నారని వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి రాహుల్ గాంధీ అధ్యక్షతన ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడేందుకు కాంగ్రెస్ నాయకులు కంకణం కట్టుకోవాలని సూచించారు. అంబేద్కర్ ను అవమానపరచడం భారత దేశ ప్రజలు సహించారని రాజ్యాంగాన్ని రక్షించడానికి ఎంతకైనా తెగిస్తారని అన్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ మునిసిపల్ చైర్మన్ మహేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఇలా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి నాయకులు చీర్ల జనార్ధన్ కోళ్ల వెంకటేష్ రాగి వేణు సత్యశీలా రెడ్డి గణేష్ గౌడ్ నారాయణ రాములు యాదవ్ అశోక్ కుమార్ రెడ్డి పర్వతాలు మాధవరెడ్డి వేనాచారి ఆవుల చంద్రశేఖర్ గంగాధర్ గట్టు రాజు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.




# క్రిస్మస్ ఈవ్ సందర్భంగా సాయి భోజన్

### - గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం
### - బెల్లంపల్లి కెమికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం
### - బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

క్రిస్మస్ ఈవ్ సందర్భంగా యేసుక్రీస్తు జన్మదిన స్మరణలో బెల్లంపల్లి పట్టణంలోని కెమికల్ ఏరియాలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

**సర్వ మతాల సారం సేవే**

ప్రపంచంలోని అన్ని మతాల సారం సేవా మార్గంలో ప్రయాణించడమేనని.. ప్రేమ తత్వాన్ని పంచడమేనని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. ప్రపంచ మానవాళికి శాంతిని బోధించిన జీసస్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తమ ట్రస్టు సర్వ మతాల సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ.. మానవత్వాన్ని పెంపొందించడంలో, సేవా తత్వాన్ని పంచడంలో ముందుంటుందని వివరించారు.




**అన్నదాన సేవలో భాగస్వామ్యం కండి**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ సేవకులు ఓడ్డారి హరిబాబు రాజకుమారి, ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి, కాడపాక మహేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## మోసపూరితమైన ప్రకటనలు చేస్తే 50 లక్షల వరకు జరిమానా

### - మోసపూరిత ప్రకటనలు యాడ్ ఇచ్చే సెలబ్రిటీలకు 50 లక్షల వరకు జురుమానా

**నిజామాబాద్ డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**



జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంతంలో డిజిటల్ సౌలభ్యం పోస్టల్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నినాదం"వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం " పోస్టర్ విడుదల చెయ్యడం మరియు ఈ నినాదం వినియోగదారులకు బహుళ ప్రయోజనాలు చేకూర్చనుంది ప్రస్తుతం ఉరుకులు పరుగుల జీవితంలో నేరాలు ఘోరాలు మోసపూరిత ప్రకటనలు ఆన్లైన్ మోసాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతున్న కల్తీలు ఇవన్నీ ఒక ఎత్తు అయితే మరో ప్రక్క విద్య, వైద్యం, వ్యాపారంగా మారడం మరియు ఫైనాన్స్, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్స్ ,రియల్ ఎస్టేట్ లాంటి కొన్ని సంస్థలు చేస్తున్నటువంటి మోసాలకు విని యోగదారిలో విపరీతంగా నష్టపోతున్నారు తమకు జరిగిన కష్టనష్టాలకు జిల్లా వినియోగదారుల కమిషన్లు, రాష్ట్ర కమిషన్లు,జాతీయ కమిషన్లు, మరియు రాష్ట్రంలోని వినియోగదారుల సంఘాలు పనిచేస్తున్నప్పటికీ సత్వర న్యాయం వినియోగదారుడు పొందలేకపోతున్నాడు.ఇట్టి తరుణంలో భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ వినియోగదారుల సంఘాల కోరిక మేరకు వినియోగదారుల సౌలభ్యం కోసం 2019 వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టని రూపకల్పన చేయడం జరిగింది.ఈ చట్టం ద్వారా మనము ఎక్కడ వస్తువు కొన్న ఉదాహరణకు ఢిల్లీలోను బాంబేలోనూ మనం టూర్ లో వెళ్ళినప్పుడు ఏదైనా వస్తువు కొనుక్కొని వస్తాము,మనముండే ప్రదేశం కానివ్వండి ఏదైనా గ్రామీణ ప్రాంతము ఏ జిల్లాలో వాళ్ళం అదే జిల్లాలో వినియోగదారుల కమిషన్లు కేసులు వేసుకొని నష్టపరిహారం పొందే అవకాశం కల్పించడం జరిగింది. మోసపూరిత ప్రకటనలు యాడ్ ఇచ్చేటువంటి సెలబ్రిటీలకు 50 లక్షల వరకు జురుమానా తో పాటు జైలు శిక్ష విధించనుందికల్తీలు చేసిన వారికి కూడా జైలు శిక్షతోపాటు జుర్మాన విధించే విధంగా ఆన్లైన్ కొనుగోలు చేసే వాళ్ళు కూడా కష్టం నష్టం జరిగితే వినియోగదారుల కమిషనర్లను ఆశ్రయించవచ్చు మరియు భారత ప్రభుత్వం సీసీపీఏ సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఏర్పాటు చేయడం జరిగింది తప్పుడు ప్రచారం మోసాలు చేసే పెద్ద పెద్ద కంపెనీల పైన కూడా సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీకి ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకునే అవకాశం ఉంది,.అదేవిధంగా స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ డిస్టిక్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీస్ ని కూడా పనిచేస్తూ ఉన్నాయి, కావున వినియోగదారులు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు తమ ఇంటి వద్ద నుండే తమ మొబైల్ ఫోన్ల ద్వారా అంతర్జాలం ద్వారా ఫిర్యాదులు చేసుకునేటువంటి వెసులుబాటు కల్పించడం జరిగింది అదే "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం అందుకు జాతీయస్థాయిలో కన్స్యూమర్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది వాట్సాప్ ద్వారా కూడా మనం మనము ఫిర్యాదు చేయవచ్చు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్లైన్ నెంబర్ 1915 %శీతీ% 8800001915 ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు వినియోగదారులమైనటువంటి మనము మన హక్కులను తెలుసుకుందాం బాధ్యతగా వ్యవహరించుదాము ఇవి ఏ మన హక్కులు వస్తువులను సేవలను ఎంపిక చేసుకునే హక్కు, సమాచారం పొందే హక్కు ప్రాతినిధ్యం వహించే హక్కు వినియోగదారుల రక్షణహక్కు, వినియోగదారుల విద్యను అభ్యసించే హక్కు, మన హక్కులను తెలుసుకుందాం విపని వీధిలో వినియోగదారుడే రారాజు అని చాటుకుందాం.సివిల్ సప్లై అధికారుల సమక్షంలో అధ్యక్షులు జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్,సివిల్ సప్లై డిఎం ఏఎస్ఓ రవికుమార్ రాథోడ్,లీగల్ మెట్రాలజీ అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికారులు, డ్రాగ్ ఇన్స్పెక్టర్లు, ఇందూరు కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సందు, ప్రవీణ్, సంయుక్త కార్యదర్శిలు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్ తదితరులు ఉన్నారు.

## గిరిజన భవన్ నిర్మాణాన్ని నాణ్యవంతంగా చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

జిల్లాలో గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం వనపర్తి మండల పరిధిలోని రాజపేట గ్రామ శివారులో నిర్మిస్తున్న గిరిజన భవన్ ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. గిరిజన భవన్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు

**హైదరాబాద్ డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**




రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 31వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. జనవరి 1 నుంచి మార్చి 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు.